

సత్యయుగ పునరగమనం
– श्रीराम शर्मा आचार्य

గాయపడిన క్రౌంచపక్షి విలాపాన్ని చూసి వాల్మీకితో పక్షగాన కరుణ ఉప్పొంగిందో, అదే క్షణాన ఆయన ఆదికవిగా ఆవిర్భవించాడు. ఋషుల అస్థిపంజరాలు గుట్టలను చూసి రాముని కరుణార్ద్రహృదయుడై భుజం చరిచి ప్రతిజ్ఞ చేశాడు. నిశిచర్ హీన కరౌః మహి ప్రళయం, భూకంపం, దుర్భిక్షం, మహామారి రోగాలు లాంటి ఆపత్కాలంలో అసంఖ్యాకులు బాధలు పడుతున్నప్పుడు నిర్భయులు నిష్క్రియాపరులుగా ఉంటారు. సహృదయులైతే తమ సామర్థ్యాన్ని బట్టి సహాయం చేయడానికి పరుగులు పెడతారు. అలా చేయకపోతే వారి ఆత్మ వారిని వేధిస్తూ వ్యాకులతకు గురిచేస్తుంది. నిర్భయులను నరపిశాచులు అంటారు. మానవులలో వారికి కొరత లేదు.

అభివృద్ధి అంతిమ మెట్టు భావ సంవేదనలను మనసును నొప్పింప జేసే కరుణ విస్తరణలోనే ఉంది. దీనినే అందరిన ఉన్నతి అనికూడా అంటారు. అనుభూతులు ఉంటేనే సేవా సాధన సాధ్యమవుతుంది. ధర్మ ఆచరణ కూడా ఇందులో తక్కువేమీ లేదు. ఏదో విధంగా సంవేదనలు జాగృతమై అవసరమైన వారికి అవసరమైన వాడి ఇవ్వకుండా ఉండలేని దేవత్వాన్ని సాక్షాత్కరింపజేయడమే తపశ్చర్య, యోగసాధుల లక్ష్యం కూడా. ఎవరి ఇచ్చే స్వభావం ఎవరికి ఉంటుందో, వారి ఈ భూమి మీద దేవతలుగా పిలువబడతారు. వారిని అభినందిస్తూ, అనుకరించే వివేకవంతులైన భక్తజనాన్ని చూస్తూ ఉంటాము.

ఇచ్చే ప్రవృత్తిగల ఆత్మల సమన్వయ సంఘటన ఎక్కడ ఏర్పడుతుందో ఆ ప్రాంతం స్వర్గధామంగా సంబోధింపబడుతుంది. ఇలాంటి లోకం, ప్రాంతం ఎక్కడా ఉన్నా లేకపోయినా, సత్యం ఏవిటంటే సహృదయులు, సేవాభావనలు కలవారు, ఉదార చేతనాపరులు స్వయంగా దేవమానవులే కాక కార్యరంగళి కూడా స్వర్గంలాంటి లేదా సత్యయుగకాల సంస్కరణలు అని చెప్పగలిగేది ఏదో ఒకటి చేయకుండా ఉండలేరు.

మన కాలాన్ని అపూర్వమైన ప్రగతిశీల ప్రగతిశీల యుగంగా గర్వంతో స్తుతిస్తున్నారు. ఇది నిజమేకూడా. ఎందుకంటే ఇప్పుడున్న సుఖసాధనాలు ఇంతకు ముందెన్నడూ లేవు. జలయానం, వాయుయానం, రైలు, మోటార్లు లాంటి వేగంగా నడిచే వాహనాలు, టెలిఫోన్, రేడియో, సినిమా, దూరదర్శన్ లాంటి సంచార సాధనాలు, ఇంతకుముందు కల్పనలో కూడా వచ్చేవి కావు. పరిశ్రమలలో అత్యధిక ఉత్పాదన, సర్జరీ, అంగమార్పిడిలాంటి సౌకర్యాలు పూర్వం ఎక్కడివి? విజ్ఞాన శాస్త్రం పౌరాణిక విశ్వకర్మను ఎక్కడో వెనక్కు నెట్టివేసిందని చెబుతుంటారు.

బుద్ధివాదులు ప్రగతికూడా తక్కువేమీ లేదు. జ్ఞానం, పురాతన ఏకాకియైన ధర్మశాస్త్రంతో పోలిస్తే ఇపుడు అర్థశాస్త్రం, రాజనీతిశాస్త్రం, తర్కశాస్త్రం, సమాజ శాస్త్రం, మానోవిజ్ఞాన శాస్త్రం లాంటి అనేక శాస్త్రాల అసాధారణ రూపాన్ని సంతరించుకొని భవిష్యత్తులో ఇంకా ఎక్కువ అన్వేషణకు మార్గాలు తెరిచాయి. పరిశోధనా సంస్థలు, ప్రయోగశాలల ఆవిష్కరణలు ఏమి తెలియజేస్తున్నాయి భవిష్యత్తులో మనిషి ఎంత ఎక్కువ జ్ఞానాన్ని, విజ్ఞానాన్ని అన్వేషిస్తాడంటే పురాతన కాలంలో లభించినవి వాటిముందు ఎందుకు కోరగానివిగా అవుతాయి.

ఈ తథాకథిత ప్రగతి ఎక్కడదాకా వెళ్ళిందంటే ఈశ్వరుడు మరణించారని లేదా అతనిని చంపివేయాలని చెప్పడం ప్రారంభించింది. మత సంబంధంగా నూతన వ్యాఖ్య వివేచన ఏమిటంటే ఇదంతా అంధవిశ్వాసాల జనసమూహం మాత్రమే. దానిని యథావిధంగా స్వీకరించడానికి గొంతులోని దిగే నల్లమందు మాత్రలాంటిది అని చెప్పవచ్చు.

ఇక్కడ ఆవిష్కరణలు, అన్వేషణల ఫలితాల సదుపయోగం దురుపయోగం గురించి మాట్లాడడంలేదు. ఈ రాజులలో విభిన్న రంగాలలో జరిగిన ప్రగతి అసాధారణం, అపూర్వం అనేది మాత్రం స్పష్టం. వికాస విస్తరణ అయితే ప్రతి మంచి-చెడుల ప్రారంభానికి అన్వయించుకోవచ్చు అనగా ఈనాడు ప్రగతిశీలత యొక్క దావ్యాలాన్ని అంగీకరించవలసిందే. అయినా కూడా ఒక ప్రశ్న ఎప్పటికి జవాబులేని ప్రశ్నగానే మిగిలిపోతుంది. అది ఈ తథావధిత ప్రగతి దుర్గతుల సుడిగాలులను, ఎందుకు తనతో తీసుకొచ్చి విరజిమ్ముతుంది?

కాలుష్యం, యుద్ధోన్మాదం, ఆహారకొరత, అపరాధబుద్ధి మొదలైన సమస్యలు అన్ని హద్దులనూ చెరిపేస్తూ వస్తున్నాయి. అనారోగ్యం, బలహీనత మరియు చింతనలు ప్రచండ వేగంగా ఎందుకు తలయెత్తుతున్నాయి? సమీప భవిష్యత్తు గురించి వివేక వంతులు ఇలా చెబుతున్నారు - పరిస్థితి ఇలాగే ఉంటే - రైలు ఇవే పట్టాల మీద సాగుతూ ఉండే ఆపదలు పెరిగిపెరిగి మహాప్రళయం లాంటి స్థితికి చేరుతుంది. జలవాయువులలో విషం ఎంత వేగంగా పెరుగుతూ ఉందంటే దానిని నెమ్మదినెమ్మదిగా అందరినీ భక్షించే ఆత్మహత్య అనే పేరు ఇవ్వవచ్చు. పెరుగుతున్న ఉష్ణోగ్రతలు ధ్రువాల మంచును కరిగించి సముద్రాలలో ఉప్పెన తీసుకుని వస్తే భూవాసులు మునిగి చనిపోయే ప్రమాదం పొంచి ఉంది. అడవుల నరికివేత, వేగంగా విస్తరిస్తున్న ఎడారులు, భూసార తగ్గుదల, వాతావరణంలో ఆశ్చర్యకరమైన మార్పులు, ఆమ్లవర్షాలు, అణువికిరణం, పెరుగుతున్న జనసంఖ్యకు అనుగుణంగా వస్తువుల పెరుగుదల లేకపోవడం, లాంటి అనేకానేక ప్రశ్నలు జటిలంగా ఉన్నాయి. వీటిలో ఏ ప్రశ్నను తీసుకున్నా ఈ సమస్యలన్నింటికీ తథాగధిత ప్రగతియే కారణమని తెలుస్తుంది. ఒక రూపాయి సంపాదిస్తే వందరూపాయలు ఖర్చు ఎదురుచూసే ఆ ప్రగతి ఎవరికోసం? ఎందుకోసం?

ఆశ్చర్య పడవలసిన దేమంటే చివరికి ఇదంతా ఏంకాబోతోంది? ఎలా జరగబోతోంది? ఇదంతా ఎవరు చేయిస్తున్నారు. ఎంతో పొందే సరంజామాకు అందించి నూతన అల్లాఉద్దీన్ అద్భుత దీపాన్ని వెలిగించడానికి వెళ్ళిన ఆ చాతుర్యం చివరికి ఎందుకు తప్పటడుగులు వేస్తోంది? దాని లక్ష్యం ప్రకృతిపై విజయం మరి జరిగిదేమిటి? మూడు లోకాలను మూడు అంగలలో కొలిచే బాధ్యత స్థిరత్వం చెదిరిపోగానే వణుకుతూ దారిలో కాళ్ళు చాపుకొని పడుకున్నదా? అది కూడా ముందు నుయ్యి వెనుక గొయ్యి అనే స్థితినుండి అడుగు ముందుకు పడటం లేదు. ఈ పాము చుంచెలక స్థితినుండి ఎలా బయట పడాలి? మింగుడు పడదు. బయటకు రాదు.

చిల్లుపడిన కుండల నీళ్ళు నింపినా అవి ఎంతో సేపు నిలవవు. జల్లెడలో పాలు పితికితే ఎక్కువ పాలిచ్చే ఆవును పాలించు వాడు కూడా ఖిన్నుడవుతాడు. అలాంటి కొన్ని తప్పులే మనుషుల ద్వారా జరిగాయి. ఈ కారణంగానే ఎంతో శ్రమించి సాధించుకున్న ప్రయోజనాలు చేతికందిన తరువాత కూడా, లేని వారిని ఇవ్వవలసిన పరిస్థితి వస్తోంది. అయితే ఈ అసమంజత స్థితి ఎక్కువ కాలం ఉండదని గుర్తుంచుకోవాలి. ఎదురవుతున్న

ఆపదలకు కారణాన్ని వెతికి శాంతచిత్తంతో వాటికి సమాధానాలు కనుక్కోలేనంత బలహీనుడు కాదు మానవుడు.

గొప్పదనాన్ని సాధించినంత మాత్రాన సరిపోదు. దానిని స్థిరంగా ఉంచుకోవడం, సద్వినియోగం చేసుకోవడం ద్వారా లాభాలను పొందడానికి తెలి, మంచి తార్కిన స్వభావం మరియు ప్రతిభ అవసరం. భావ సంవేదనలతో నిండిన వ్యక్తులే ఆ రితిని, నీతిని అర్థం చేసుకోగలుగుతారు. ఈ ఆధారంపైనే సంపద సద్వినియోగం అవుతుంది. ఈనాటి ప్రజలు భావ సంవేదనల మహాత్వాన్ని మర్చిపోయారు. వాటిని పతనం చేస్తూ, పోగొట్టుకుంటూ వస్తున్నాడు. లభించిన ప్రయోజనాలకు సైతం ఆపదలుగా మారడానికి ఇదే కారణం.

భయానక స్థితి వెనుక యదార్థత

అపరిమిత వైభవాన్ని సంపాదించవచ్చు. అయితే దానిని ఒక్కడే జీర్ణం చేసుకోలేడు. మనిషి యొక్క కడుపు చాలా చిన్నది. ఆధీనంగా కనుక సంపాదిస్తే దానిని కడుపులో దాచుకోవాలనే కోరిక బలంగా తయారవుతుంది. అయితే అసాధ్యం. రుచిగా ఉన్నాయయితే అని నియమిత పరిమాణం కన్నా ఎవరైనా ఎక్కువ తింటే విరోచనాలు, వాంతులు, కడుపునొప్పి మొదలైన ఆపదలు వస్తాయి.

శారీరక, మానసిక రంగాలు రెండూ భౌతిక పదార్థాలు సంరచన ఆధారంగానే నిర్మించబడ్డాయి. వాటికి కూడా ఇతర పదార్థాల లాగే ఒక పరిమితి, పరిధి ఉన్నాయి. జీవించడానికి, అభీష్ట కార్యాలను నిర్వహించడానికి పరిమిత శక్తి, సక్రియత, సాధన సామాగ్రి ఉంటేచాలు. దానిని ఉల్లంఘిస్తే చెలియలి కట్టను తెంచుకొని ప్రవహించే ఉప్పెన లాగా విశృంఖలత అనర్థాలు జరుగుతాయి. ఆ ఉన్మాద కారణంగా నీళ్ళయితే వృధా అవుతాయి. పొలాలు, రాశులు, బస్తీల మొదలైన వాటి భారీహాని జరుగుతుంది. కావాలంటే ఇదంతా తన స్వేచ్ఛాచరణ మరియు అహంకార దర్ప ప్రదర్శన అని కూడా స్తుతించుకోము అయితే ఎక్కడ ఎప్పుడు ఈ ఉన్మాద చర్చ జరిగినా దానిని తిట్టడమే జరుగుతుంది.

ఉపయోగం దృష్టితో చూస్తే కొద్ది సాధనాలలో కూడా చక్కగా పని జరిగిపోతుంది. కాని అపవ్యయానికి ఏ పరిమితి, కట్టుబాటు లేదు. ఎవ్వరైనా కావాలనుకుంటే లక్షలాది నోట్లు ఒక చోట చేర్చి అగ్గిపుల్లవెలిగించి హోలీమంట వేసేలాంటి పనులకు ఆత్మాహాన్ని చూపిస్తూ ఆనందాన్ని వ్యక్తం చేయవచ్చు. అయితే ఈ అవవ్యయాన్ని తెలివిగల వారెవరూ సహించలేరు, సమర్థించలేదు. అపరిమితమైన పొగడ్తలు అహంకారం గల అతివాదులను గొడ్డళ్ళతో తమ కాళ్ళను తామే నరుక్కునే స్థాయికూడా తీసుకెళ్తాయి.

కామం, కోరికలు ఎంతగా తినివేస్తాయంటే వాటిని తృప్తిపరచడానికి కుబేరుని సంపద, ఇంద్రుని సామర్థ్యం కూడా తక్కువే అవుతాయి. కోరికల ఎడారిలోని వేడిని చల్లార్చడానికి కొంచెం సాధన సామాగ్రి అనే నీటితో సాధ్యం కాదు. ఎక్కడికక్కడ అసంతృప్తియే మిగిలిపోతుంది. కొంత భాగం అయితే ఆ దాహాన్ని ఇంకా వేగంగా పెంచి అగ్నికి ఆజ్యం పోసినట్లు ఆ కోరికను ఇంకా ఇంకా పెంచుతుంది.

అతి సామాన్యంగా కనిపించే మనసు యొక్క వీరత్వాన్ని చెప్పాలా? అది యక్షరాక్షసుల తరహాలో అదృశ్యంగానే ఉంటుంది. అయితే కుతూహలాన్ని, ఉత్సుకతిని ఎంతగా తయారుచేసి చూపిస్తూ ఉంటుందంటే ఆ వ్యామోహంలో చిక్కుకున్న మనిషి దిగ్భ్రాంతి చెందిన సంచార వ్యాపారిలా అటూ ఇటూ తిరగడానికి తన చాతన శక్తినంతా నాశనం చేసుకుంటారు. భోగేచ్ఛ అయితే సముద్రం లోతు, వెడల్పు కన్నా పెద్దది. దానిని భస్మాసురుడు, వృత్తాసురుడు, మహిష్మాసురుడు లాంటి మహారాక్షసులు కూడా తృప్తి పరచలేకపోయారు. మరి దానిని శాంతింపచేసి సంతోషాన్ని పొందగలగడం మానవునికి సాధ్యమవుతుందా?

దిగ్భ్రాంతుడైన మనిషి తనకు తాను శరీరం వరకే పరిమితం చేసుకొని కూర్చున్నాడు. ఎందుకంటే ప్రత్యక్షంగా కనబడేది అదే కనుక. మనసు అదృశ్యమే కావచ్చు. కాని అది కూడా శరీరంలోనే అవయవమే. దీనిని పదకొండవ ఇంద్రియంగా కూడా చెబుతుంటారు. ప్రస్తుతం కాముకత, పేరాశ ఈరెండు కలిసి ఆట ఆడుతున్నాయి. వాటి ఆట అనంతకాలం జరిగినా కూడా ఎప్పటికీ అంతం కాదు. చిక్కుసమస్యా భవబంధనాలలో బంధించబడిన జీవి చిత్ర విచిత్రమైన లోపాలను అనుభవిస్తుంటారు. సమతుల్యత ఉండదు. ఉద్విగ్నత, చింత, అపనమ్మకాలతో భయపడుతూ ఉంటాడు. ఆశ్చర్యపడవలసిన విషయం ఏమిటంటే అవాంఛనీయ ఉచ్చులోంచి తననుతాను బయటపడటానికి ఏదైనా చేయడం సరికదా కనీసం ఆలోచించే ప్రయత్నం కూడా చేయలేదు. అందు విరుద్ధంగా చెడుమార్గంలో నడుస్తూ ఇతరులను కూడా అందుకు ప్రోత్సహిస్తూ ఉంటాడు. మరి అనర్థాలు వస్తాయంటే ఎందుకు రావు?

ఇదే ఈనాటి మానవుని తాత్విక పర్యవేక్షణ. మూర్ఖత్వాన్ని వినడానికి, చెప్పడానికి హాస్యాస్పదమే అయినా వాస్తవానికి ఆవేశాన్ని ఆపడం ఎంతో మంచివారికి కూడా సాధ్యం కాదు. ఈ ఉన్మాదం సామూహికంగా అవతరించినపుడు పరిస్థితి ఒక పెద్ద పిచ్చిఆసుపత్రిగా తయారవుతుంది. అందులో రోగులు ఒకరికొకరు కూలదోసుకోవడం, పెడదారి పట్టించడం, సతాయించడం, నాశనం చేసుకోవడం లాంటి మోసాలలో పడిపోతారు. అంతా హానినే తలపెడుతూ ఉంటారు.

ప్రపంచం నిద్రపోతున్నాప్పుడు యోగులు నిద్రలేస్తారని గీతలో కృష్ణుడు చెప్పిన మాట అక్షరాలా నిజం. అసంఖ్యాకులు అవాంఛనీయ అలలో పడి లేస్తున్న ప్రస్తుత ప్రవాహంతో ముందుకు సాగే బదులు ఏదైనా ఆశ్రయాన్నిచ్చే తీరాన్ని వెదుక్కోవాలని ఆలోచించినపుడే దీనికి ప్రామాణికత చేకూరుతుంది. సాంప్రదాయాలనుండి బయటపడి నూతన నడవడికను అలవర్చుకొని యదార్థతను ఆశ్రయించే ఉత్సాహం ఉల్లాసం ఉప్పొంగాలి లేకపోతే కాలువలు, జలసంపద అంతా సముద్రంలో కలిసిపోయి త్రాగడానికి పనికిరాకుండా పోతుంది.

ప్రస్తుతం సర్వత్రా పొగమంచు కమ్ముకొని ఉన్నట్లు కనబడుతుంది. శిశిర ఋతువులు ఆకులురాలున్నట్లు సర్వత్రా కపటాలు, మోసాలు, బూటకాలే కనబడుతున్నాయి. పతన, పరాభవాలే తమ ఢంకను బజాయిస్తున్నాయి. భవిష్యత్తు అంధకారమయంగా కనబడుతోంది. మనుషులంతా

సామూహిక ఆత్మహత్యలు చేసుకొనే ఆవేశంతో పీడిలవబడుతున్నట్లు తోస్తోంది. ఎలుకలు, కుందేళ్ళు సంఖ్య అసాధారణంగా పెరిగినప్పుడు, వాటికి కావలసిన తిండి, నీళ్ళు, ఆవాసం దొరకనప్పుడు అవి ఏదైనా పెద్ద జలాశయంలో మునిగి చనిపోవడానికి వెనుకాముందు ఆలోచించకుండా పరుగులు తీస్తాయి. జరుగుతున్న గతివిధులను, సమీక్షించిచూస్తే మానవుల శక్తి, మహాత్యం, సంపద ప్రగతిని ఏ మాత్రం కావాడలేని ఒక తుఫాను రాబోతోందని అనిపిస్తుంది.

అహంకారులైన యదువంశీయులు తమలో తాము యుద్ధాలు చేసుకుని అంతరించి పోయారు. వారిమీద బయటి నుంచి ఎటువంటి దాడి జరుగలేదు. నిప్పు ముందుగా ఎక్కడ రగులుకుందో ఆ స్థానాన్ని కాల్చివేస్తుంది. చెలరేగే కామ కోరికలు, అని యంత్రిత కోరికలు, ఉన్మాదంలాంటి త్రిదోషాలు, తారాస్థాయికి చేరి మానవీయ గౌరవాన్ని కాలరాస్తున్నప్పుడు తప్పించుకోవడానికి ఏ మార్గమూ మిగలదు. ప్రస్తుతం తుఫానులా ఉప్పొంగుతున్న అనాచారం చూస్తుంటే నిజంగా మనం మహావినాశన ప్రళయం వైపు నేరుగా పరుగుల తీస్తున్నట్లు కనిపిస్తోంది.

ప్రచండ ప్రవాహాన్ని ఆపగలిగే ఆనకట్టను కట్టి జలధారను కాలువల ద్వారా పొలాలకు, అందించేపని ఖచ్చితంగా కష్టసాధ్యమైనది. శ్రమతో కూడుకున్నది. అయితే చేసేవాళ్ళు ప్రాణాపణంగా తమశక్తిని సృజనాత్మకత అనే సదాశయంతో చేస్తే వారి సాధన చమత్కార పరిణామాలనే ఆవిష్కరిస్తుంది. కొండలు తొలిచి పొడవైన కాలువలు త్రవ్వడంలో ఒంటరి ప్రయాసలే విజయం సాధించాయి. గంగని స్వర్గంనుండి భూమిపైకి తీసుకురావడానికి భగీరథుడు ఒంటరిగానే పోరాడి సాధించారు. అంతటా వ్యాపించిన అంధకారం మీద చిన్నవాడుగా కనిపించే సూర్యుడే విజయాన్ని పొందుతాడు. కాబట్టి ఈనాడు ప్రతి విషయంలోనూ భయమే ఆవహించి ఉన్న ఈ పరిస్థితులు మానవునిలో ఉత్కృష్ట ఆలోచనలు ఉదయిస్తే తప్పక మారిపోతాయి.

మహాప్రయోజన శ్రేయోధికారులు కండి

పడగొట్టే, నాశనం చేసే ధ్వంసాత్మక కార్యాలలో అనేకమంది మనస్ఫూర్తిగా సహాయం చేయడానికి – సహజంగానే సిద్ధంగా ఉంటారు. హోళీ ఉత్సాహంతో మంట వేయడానికి చిన్నపిల్లల నుండి యువకుల వరకు పుల్లలను సేకరించడానికి ముందుకు వస్తారు. సమాధిల కుప్పకు అగ్ని అంటించగానే చప్పట్లుకొట్టే, ఆనందంతో గంతులు వేసే వారు కూడా తక్కువేమీ ఉండరు. అయితే ఇంటికప్పు వేసేటప్పుడు కష్టం తెలుస్తుంది. పిలిచినా కూడా ఇరుగుపొరుగు వారు తప్పించుకోవడం చూశాం. అపుడు పనిని ఒంటరి శక్తితోనే చేయాలి. కవి రవీంద్రనాథ్ ఠాగూర్ సరిగానే చెప్పాడు – సత్ప్రయోజనాల దిశగా ఏదైనా చేయాలనుకుంటే 'ఏకలా చలో రే' (ఒంటరిగానే సాదు) అన్న నీతినే పాటించాలి. గీతాకారుని సూచనల ప్రకారం ప్రపంచం అంతా మోహనిద్రలో సొమ్మసిల్లి జోగుతుందో అప్పుడుకూడా యోగులు పరిస్థితులకు విరుద్ధంగా జాగృతమై ఉండి, జనుల రక్షణకు ధైర్యాన్ని కూడదీసుకోవాలి. అంతేకాదు దీపావళి లాంటి విశేష పర్వదినాలలో ప్రజ్వలించే దీపాల సమూహం అంతటా వెలుగు జలుగులు విరజిమ్ముతూ కనిపిస్తాయి. ఒంటరిగా సాగేవారిని ప్రారంభంలో అందరూ అపహాస్యం చేస్తారు. నిరాధిస్తారు. అయితే అత్యున్నత లక్ష్యదిశగా ఎవరైనా అడుగులు వేస్తే ఉంటే వారికి సహాయకులు, లభించి పెరుగుతూ ఉంటారు.

నిష్టతో నిండిన శ్రమతో అద్భుతమైన ఆకర్షణ వుంటుంది. దాని ప్రభావం మంచి, చెడు రెండు రకాల ప్రయోగాలలోను కనబడుతుంది. దొంగలు–ధూర్తులు, రౌడీలు–తిరుగుబోతులు, దుర్మార్గులు, వ్యభిచారులు, తాగుబోతులు, మోసగాళ్ళు కలిసిమెలసి ఎంతో శక్తినుపయోగించి పతనం చేస్తుంటే సృజనాత్మక సంకల్ప బధులు, ప్రామాణిక ప్రగతిశీలురు చివరివరకు ఒంటరిగానే మిగిలిపోతారు. లోకకళ్యాణం కోసం భగీరథుడు గంగను భూమి మీదకు పిలిచినపుడు బ్రహ్మావిష్ణువు గంగను ప్రేరేపించి పంపించారు. ధారణ చేయడానికి శివుడు వెంటనే సిద్ధపడ్డాడు. నవ సృష్టిలో లగ్నమయ్యే వ్యక్తులను ఎవరూ సహాయం చేయకపోవడం అనేది ఉండదు. హనుమంతుడు శ్రేయస్సును పొందకపోతే, నవ సృజన కార్యరంగంలోని యుద్ధవీరులకు సహాయం చేయడానికి అదృశ్యశక్తి దృశ్య సంఘటనల రూపంలో పరుగులు తీస్తూ ఎందుకు రాదు?

ఈనాడు ఆపదలు కాలసర్పంలో నోరుతెరుచుకొని కనబడుతున్నాయి. ఉగ్రవాదం రావణుని స్థాయిలో ఉన్నది. తమ వినాశ శక్తిని నగ్నంగా ప్రదర్శిస్తున్నాయి. కాముకత, తీవ్రకోరికలు, అహంకారాల ఉన్మాదం మహమ్మారి లాగా ప్రజలను భ్రమలో పడవేసి భయపెడుతున్నాయి. నీతిని వెనక్కు నెట్టివేసి అవినీతి దాని స్థానాన్ని ఆక్రమించింది. ఈ ఆపద విశ్వవ్యాపితంగా ఉన్న ఉన్న ప్రజలందరినీ అనేక రకాలుగా ఆక్రమించుకుంటోంది. ఇలాంటి పరిస్థితులలో **600** కోట్ల మనుషుల ఆలోచనల సంస్కరణ (ఔజీబిరిదీ గీబిరీనిరిదీవీ) ఎలా సంభవం? చెడు పరిస్థితులను మార్చే విధానం ఎలా లభిస్తుంది? మన చిన్న ఇంటిని, కుటుంబాన్ని నిర్వహించడమే కష్టమవుతుండే నూతన మానవుడిని తయారుచేయడం, నూతన ప్రపంచాన్ని సృష్టించడం మరియు నూతన భగవంతుడ్ని పిలిచే లాంటి సాధ్యంకాని సృజన ప్రక్రియ ఎలా విజయం సాధిస్తుంది?

నిస్సందేహంగా కష్టం చాలా పెద్దది. దానిని సాధించడం మాకా దుస్సాధ్యం. అయినా ఈ సృష్టిని మొలకెత్తించి పెంచి వికసింప చేయడంలోని తన ఆనందాన్ని అనుభవిస్తూ నిరంతరం పనిచేస్తూ ఉండే ఆ పరమాత్మ సత్తా సహకారాన్ని విశ్వసించి తీరాలి. మనిషికి చిన్నకార్యం కూడా కష్టమే కావచ్చు. కాని భగవంతుని నీడలో ఉండేవారికి ఏ పనీ అసంభవం కాదని చెప్పవచ్చు. విషమ పరిస్థితుల్లో తన విశేష భూమికను నిర్వర్తించడానికి 'సంభవామి యుగే యుగే' సంబంధంగా ఆయన తన మాటను ఎప్పుడూ కట్టుబడి ఉంటాడు కూడా. మరి ప్రపంచమంతా ఆపదలో ఆవరించియున్న ఈ రాజులలో తను పరివర్తనా ప్రయత్నాన్ని ఎందుకు చేయడు? కృంగికృశించి మరణావస్థలో పునర్జన్మలాంటి పరివర్తన చేస్తూ ఉండడం ఎవరికి ప్రియమైన వినోదమో, అతనిని ఈ అంధకారాన్ని కాంతిమయంగా మార్చే ప్రభాత పర్వాన్ని తీసుకురావడం ఎందుకు కష్టమవుతుంది?

యుగ పరివర్తనలో కంటికి కనిపించే భూమిక ప్రామాణిక ప్రతిభావంతులదే ఉంటుంది. అయితేవారి వెనుక అదృశ్య శక్తి యొక్క అసాధారణ సహకారం ఉంటుంది. కంటికి కనిపించే కొయ్యబొమ్మల అభ్యయం వెనుక కూడా గారడీవాడి వేళ్ళకు బంధించి వైర్లు ప్రధాన పాత్ర వహిస్తాయి. సర్వవ్యాపిత సత్తా నిరాకారి కాని ఘటనా క్రమం మాత్రం సాకార శరీరాల ద్వారానే జరుగుతుంది. దేవదూతలలో ఇలాంటి ఉభయపక్ష సమన్వయమే

ఉంటుంది. శరీరమైతే మనుషులకే పనిచేస్తుంది కాని ఆ శ్రేయస్సును పొందేవారికి మార్గదర్శనం, వరాల వర్షం ఆ మహాశక్తి ద్వారానే జరుగుతుంది. ఉపనిషత్తులు వారిని 'అణోరణీయాన మహతో మహీయాన్' అని వారిని పరిచయం చేయడానికి ప్రయత్నిస్తాయి.

గాలి ఒడకు కావలసిన గాలి పలకలను ముందుగానే తయారు చేసుకోవాలి. శాసనాధ్యక్షులకు శుభ్రమైన, సురక్షితమైన, ఉపయుక్తమైన స్థానాన్ని ముందే ఏర్పాటు చేసి ఉంచాలి. ఏ గొప్ప ప్రయోజనంలో ప్రస్తుతం పరమేశ్వరుని భూమిక నిర్వహించబడుతుందో దాని శ్రేయస్సు తమ వ్యక్తిత్వాన్ని పరమాత్మ సత్తాతో కలిపే స్థితికి చేరుకున్న జాగరూకులు, ఆదర్శవాదులు మరియు ప్రతిభావంతులకు మాత్రమే లభిస్తుంది. దీనిని ఎవరైనా కావాలంటే యుగసాధన అని కూడా చెప్పుకోవచ్చు.

శరీరము మరియు దాని శక్తుల మంచి – చెడుల పరాక్రమాన్ని రాబోయే రాజులలో చూడవచ్చు. సమర్థత, నైపుణ్యం మరియు సంపన్నతుల జయజయధ్వానాలు లభిస్తాయి. అయితే ఈ మూడు రంగాలలో వ్యాపించిన అరాజకత్వమే ఆపదలను ముందుకు తెచ్చిందని, వాటినుంచి బయటపడడానికి వ్యక్తులు, సమాజం విలవిలాడుతున్నాయని గుర్తుంచుకోవాలి.

ఈ మూడింటినీ మించిన శక్తి మరొకటి ఉంది – భావ అనుభూతులు (భావ సంవేదనలు). ఇవే దైవీ వరాల రూపంలో మనిషి యొక్క స్వచ్ఛమైన అంతరాత్మలో ప్రవేశించినప్పుడు అతనిని పూర్తిగా సంతృప్తి పరచి మృధువుగా తయారుచేస్తుంది. ఇది అంతకరణంతో కలిసినప్పుడు అతడు దేవదూత స్థాయికి వా చేరుతాడు. భౌతిక ఆకర్షణలు, ప్రలోభాలు మరియు చేయా, ఒత్తిడుల నుండి తనకు తాను రక్షించుకునే శక్తిని కలిగి ఉంటాడు. దిశగా ఈ ఒక్క ఆధారం మీదే సాధకునిలో అనేక దైవీ తత్వాలు ఒంటరిగానే నిండుతూ ఉంటాయి.

ఒక్కమాటలో చెప్పాలంటే రాబోయే రోజులలో క్రూరమైన స్వార్థాన్ని నిర్జించి దాని స్థానంలో ఉదార భావ సంవేదనలను అంతఃకరణ లోతుల్లో ప్రతిష్టింపజేసి, త్రవ్వి తీయడానికి మరియు బయటినుండి పరిశుభ్రం చేయవలసిన అవసరం ఏర్పడుతుంది. అదే యుగ పరివర్తనకు ఆధారం.

సంవేదనల సరోవరాన్ని ఎండిపోనివ్వకండి

సంపాదించటం, అనుభవించడం అనే కోరిక. వ్యాకులత ఈ దినాలలో ఎలా ఉన్మాదంగా ప్రజల మనసుకును ఆక్రమించుకున్నాయంటే దాని కారణంగా ధనమే స్వార్థానికి ఆధారంగా తోస్తోంది. ఇలాంటి పరిస్థితులలో వక్రమార్గాన్ని అనుసరించడంలో ఆశ్చర్యం ఏమీ లేదు.

మానవ దివ్య చేతన ఇలాంటి వాటిని అనుసరించడం ఎప్పటికీ అవాంఛనీయమే. ఈ విధంగా క్రిమికీటకాలు, పశుపక్ష్యాదులు కూడా చేయవు. అవి శారీరక చర్య కోసం కావలసిన సామాగ్రిని పొందిన తరువాత ప్రకృతి సూచించిన కార్యాలలో నిమగ్నమవుతాయి. వాటిలో వాటి స్వార్థం కూడా తీరడమేకాక విశ్వవ్యవస్థ సక్రమ నిర్వహణలో కొంత సహకారం కూడా లభిస్తుంది. సంపాదించి కూడబెట్టుకోవడం దేనికీ ఇష్టం ఉండదు. అనుభవించడంలో అతిని కూడా ప్రదర్శించవు. సింహం, పులి వరకు పొట్టనిండిన తరువాత సమీపంలో సంచరించే చిన్న చిన్న జంతువులతో కూడా విసిగించి, బాధించవు.

మనిషి తన విశిష్టతను సాధనాలను కూడ బెట్టి అనుభవించే ఆతురతిలో వినియోగించడం వలన హుంతాతనాన్ని పోగొట్టుకుంటున్నాడు. అతనికి పెద్ద కర్తవ్యం నిర్దారింపబడి ఉంది. నాయమన సాధన ద్వారా విశ్వ ఉద్యానవనానికి అధికారిగా మారి సర్వత్రా శోభ మరియు అందమైన వాతావరణాన్ని నిర్మించగలిగితే ఆత్మను సంస్కరించుకోవాలి. ప్రాణులన్నీ తమ స్వభావానికి అనుగుణంగా గతివిధులను నిర్వర్తిస్తూ ఉంటే మనిషి ఒక్కడే అనవసర సంపాదన మరియు సుఖాల అనుభవానికి బానిసై ఆపదలలో చిక్కుకొని కలత చెందుతూ భయపడుతూ ఉండవలసిన ధౌర్భాగ్యం ఏమిటి?

లోతుగా మునిగిన తరువాత విరుద్ధమైన బాటకు కారణం అర్థమవుతుంది. భావ – అనుభూతుల ప్రవాహానికి ఎండిపోతే ఎండిపోయిన చెరువులాంటి శుష్కత్వమే మిగులుతుంది. దీనిని చేతనా రంగ కాఠిన్యము మరియు నీరసం అనికూడా చెప్పవచ్చు. ఈ విధంగా ఉత్పన్నమైన తుచ్ఛమైన స్వార్థం కారణంగా తన వైభవం, తన సుఖాలే అంతా అని అనిపిస్తుంది. ఇంకా ఏదో ఉన్నది అన్న ఆలోచనకూడారాదు. ఇతరులకు సేవ – సహకారం అందించబడాలి కూడా ఆత్మ సంతాపం, గౌరవం లాంటి ప్రయోజనాలు ఉంటాయనే సంకేతాన్ని అందుకోవడం కూడా కష్టమవుతుంది. దృష్టి చెడిపోవడం వలన పట్టపగలుకూడా అంధకారమే కనిపిస్తుంది. చెవులలో దూది పట్టుకున్నట్లు ఎక్కడ నుండి ఎటువంటి ధ్వని వనిపించదు. అనర్థస్థాయిలోని స్వార్థమే అని భావించే స్థితి ఏర్పడుతుంది.

శరీరంలో చైతన్యం వెళ్ళిపోతే శవమై పడి వుంటుంది. దాన్ని గమ్యస్థానానికి చేర్చకపోతే కుళ్ళిపోయి అసహ్యకరవాతావరణాన్ని ఉత్పన్న చేస్తుంది. శరీరంలో చైతన్యం ఉన్నంతవరకు సమర్థంగా, సుందరంగా, తయారుచేసి ఉంది. నిర్జీవమైన నీరసంగా, కఠినంగానే ఉంటుంది. సమీప బంధువులారాదనలు, విలాపాన్ని శవం వినలేదు. చూడలేదు. వారితో ఎప్పుడూ దూర సంబంధం కూడా లేనట్లుంటుంది. భావ సంవేదన ప్రవాహం ఎండిపోయిన తరువాత మనిషి కూడా అలా అసహ్యంగా తయారవుతాడు. తన హితమైనదేదో హానికారకమేదో కూడా తెలుసుకోలేడు. ఇక ఇతరులకు సేవ – సహకారం చేయాలనే ఉత్కంఠ అనే ప్రశ్న కూడా తల ఎత్తదు.

జీవితులకు, మృతులకు వేరు వేరు ప్రపంచం ఉంది. శవాల శ్మశానంలో చోటును ఆక్రమించుకొని అటుగా వెళ్ళేవారిని అలాంటి తుంటరి పనులు ఎవరయినా చేస్తారా? వారంతా అవసర కార్యాలలో లగ్నమై ఉంటారు. ఈ రోజులలో సంవేదనాహీనులను ప్రేతాల్లాగా, సంవేదనా శీలురను జీవితుల లాంటి గతివిధులను ఆచరిస్తున్నట్లు ప్రత్యక్షంగా చూడవచ్చు.

కరుణ ఉదయించకపోతే ఇతరుల స్థితి, అవసరాల గురించి సూర్యుడు ఉదయించదు. కరుణలేని స్థితిలో కట్టెలు కొయ్యడం మరియు నిరపరాధి మాంసాన్ని బలవంతంగానే లాక్కోవడం రెండూ ఒకలాగే ఉంటాయి. ఎవరికైనా అన్యాయం చేయడం, హాని తలపెడ్డడంలో ఏ మాత్రం అనుచితం అనిపించదు. భావనల లేమి మని అంతఃకరణాన్ని రాతిబండలాగా కాఠిన్యమైపోతుంది. సంవేదనా శూన్యులను నరపశువులు అని కూడా అనలేము. ఎందుకంటే పశువులకు కూడా వాటి క్రమశిక్షణ వాటికుంటుంది. దానితో ప్రాకృతిక క్రమశిక్షణకు విరుద్ధంగా ఒక్క అడుగుకూడా ముందుకు వేయలేవు. మరల వాటి మనిషికున్నంత సామర్థ్యం, వికాసం లేవు.

భావ శ్రద్ధావిహీనులకోసం నరపిశాచి, బ్రహ్మరాక్షసుడు, మృత్యుదూత, దుర్మార్గరాక్షసుడు,లాంటి వాడిలోనే ఏదో ఒకటి ఎంపిక చేయాలి. ఎందుకంటే వారి మదమాత్సర్యాలు, వ్యక్తిగత అహంకారం ఏ స్థాయిలో ఉంటాయంటే ఇతరుల వికాసం, వినాశకాలతో బాధ మరియు అభివర్ధనతో ఎటువంటి సంబంధం ఉండదు. వారికి అంతాస్వార్థమే అయి ఉంటుంది. హిరణ్యాక్షుడు లాగా ప్రపంచ సంపదనంతా సేకరించి సముద్రంలో దాచి ఉంచి ఎవరికీ ఉపయోగపడకుండా నిరర్థకంగా చేయడమే వారిపని. అన్న విరోధంగా భావించేవారు. ఎవరికైనా ఏ అనర్థాన్నైనా చేయగలుగుతారు. పూర్వం కూడా ఇలాగే జరుగుతూ వచ్చింది. స్వార్థ అంధులకు ఈ ప్రపంచంలో ఇతరులు కూడా ఉన్నారని, వారికి కూడా జీవించడానికి అవకాశం ఇవ్వాలనే ఆలోచన కూడా రాదు. అంతా తమ కోసమే పోగుచేసుకోవడం, కాజేయడమే తమ ప్రత్యేకతగా భావించరాదు.

ప్రస్తుతం లెక్కించలేని సమస్యలున్నాయి. ఇబ్బందులు, ఆపదలు, విరోధాలకు అంతమేలేదు. ఇవి ఎక్కడనుండి ఉత్పన్నమవుతాయి? ఎందుకు బాధిస్తున్నాయి? దీని గురించి వివేచన చేస్తే అర్థమయ్యేదే మంటే కేవలం తమకు తాము, లెక్కించిందో తమవారి వరకే పరిమితమైన వారు ఇతరుల గురించి ఆలోచించలేరు. ఉదారన్యాయనిష్టను కూడ ప్రదర్శించలేరు. ఇలాంటి దిశలో పెడమార్గాలే తప్ప మరేమీ కనబడవు. దానికి ప్రతిఫలంగా అనేక కలహాలు, యుద్ధాలు చోటుచేసుకుంటాయి. ఈ దుష్ప్రవృత్తులనే అసంఖ్యాక ప్రజలు అనుసరిస్తే దాని పరిణామం వాతావరణాన్ని ఉద్విగ్నంగా తయారుచేస్తుంది.

సంవేదన ఆత్మీయుత రూపంలో వికసిస్తుంది. అపుడు మనిషి ఇతరుల బాధలను తన బాధలుగా, ఇతరుల సుఖాన్ని తన సుఖంగా గుర్తించడం ప్రారంభిస్తాడు. ఇలా సానుభూతి పరులుగా ఉండేవారు ఇతరుల అధికారాలను అపహరించే లేదా ఎవరినైనా నాశనం చేసే వ్యవహారాలు నడపలేరు. నడవడిక ఇలానే ఉంటే దుర్మార్గం అనేదే ఉండదు. ఎవరూ అకారణంగా బాధలు పడరు.

సాధారణంగా అందరికీ తన, తమ వారి హితమే అభీష్టంగా ఉంటుంది. ఈ ఆత్మభావన విశాలమయ్యే కొలది, జనసముదాయాన్ని తమ పరిధిలోకి తీసుకొని, ఇతర ప్రాణులను కూడా తమ కుటుంబంలాగా భావించి, నా లాంటివే అని తెలుసుకొని, ఇలానే ఆలోచిస్తూ ఉంటే సుఖశాంతుల మార్గం సుగమవుతుంది. కేవలం తొందరపాటు కాఠిన్యాలే అనాచారాలవైపు రెచ్చగొడతాయి. దాని ఫలితంగా లెక్కలేనన్ని ఆపదలు చుట్టుముడతాయి. భావ సంవేదనాలు సజీవంగా, క్రియాశీలంగా ఉంటే సృజనాత్మకత మరియు సహకారంతో అంతటా ఆనందకర వాతావరణాల్లో తయారవుతుంది.

సమస్యలు క్షుణ్ణంగా అర్థం చేసుకోవాలి

ప్రస్తుత అన్నిటికంటె పెద్ద తాత్కాలిక సమస్య – సమాజాన్ని ఆవరించియున్న ఆపదలకు ఏవిధంగా అధిగమించాలి, ఉజ్వల భవిష్య సంరచనకు ఏమి చేయాలి? తద్వారా ఆపదలు లేని, సువికసిత జీవనాన్ని ఎలా సాధించాలి?

సామాజిక వేత్తలు ప్రస్తుత కాష్టాలకు పేదరికమే కారణమని చెబుతున్నారు. ఈ నమ్మకంలోనే సాధనాలు, సౌకర్యాలను అధికంగా ఉత్పత్తి చేయాలని ఆ రచన జరుగుతుంది. అప్పుడు కావలసిన సుఖసాధనాలు అందుబాటులో ఉండడం వల్ల అందరూ ప్రసన్నంగా ఉండగలుగుతారు. ఇంకా లోతుగా వెళితే నిరక్షరాస్యత, దారిద్ర్యం, అనారోగ్యాలను ప్రముఖ కారణాలుగా లెక్కించవచ్చు. వీటి నివారణకోసం నూతన నీలిని నిర్ధారించవలసిన ఆవశ్యకతముగా ఉన్నది. అయితే వస్తుస్థితిని తెలుసుకోకుండా వాస్తవిక విఘ్నాల లోతువరకు వెళ్ళకుండా చేసిన లేదా చేస్తున్న ప్రయత్నాలు తమ కర్తవ్యాన్ని నిర్వహించలేవు.

దారిద్ర్యాన్ని తీసుకోండి మనిషియొక్క శారీరక మానసిక సామర్థ్యం ఎంత గొప్పదంటే దాని ఆధారంగా తనదే కాక తన పరిధిలోని అందరినీ చక్కగా పోషించి మిగిలిన దానిని సమయానుకూల అవసరాలను తీర్చే పుణ్య పరమార్థంలో వినియోగించవచ్చు. ప్రగతిని సాధించిన వారిలో తీర్చే అనేకమంది పితృసంపదగానీ, ఇతరులనుండి లభించిన సహాయం కానీ లేదు. అయినా కూడా వారు తమ మనోబలంతో, శ్రమించి ఉన్నత శిఖరాలను అధిరోహించడంలో విజయాన్ని సాధించారు. ఇది ఒక గారడీలాగా కనిపిస్తుంది.

నిజానికి ఈ విజయాల వెనుక ఒక రహస్యం దాగి ఉంటుంది. వారు లభించిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని, సరియైన దారి పయనించి, నియమిత ప్రయత్నాన్ని చేశారు. సద్గుణాలు, సత్ప్రవృత్తులు ఎవరిలో ఎక్కువగా ఉండే వారికి ప్రజల సహకారం కూడా అధికంగా ఉంటుంది. ఇదే విధానాన్ని దరిద్రులు అని పిలువబడేవారు కూడా అనుకరించగలిగితే, తమకు కావలసిన విధంగా శక్తిని ప్రయోగిస్తే, అది సంతోషదాయకంగా, ప్రసంసనీయంగా ఉంటుంది.

దీనికి విరుద్ధంగా బయటనుండి వచ్చే దానాలమీదే ఆధారపడితే లభించేది చిల్లుపడిన కుండలో పోసిన నీటిలాగే వ్యర్థమైపోతూనే ఉంటుంది. ఎటువంటి శ్రమ చేయలేరు. దుర్వ్యసనాలకు బానిసలవుతారు. ఆకాశంలో సంచరించే కుబేరుని సంపద కూడా అయోగ్యుల చెంత నిలువదు. అది లభించినా వరాల ప్రయోజనం లభించదు.

నిరక్షరాస్యతకు పుస్తకాలు, పెన్నులు లభించకపోవడం, ఎంత నిష్ఠురమాడినా ఎవరూ చెప్పడానికి సిద్ధంకాకపోవడం కారణం కాదు. విద్య

గొప్పతనం మీద అవగాహన లేకపోవడం, అందుకు ఉత్సాహం చూపకపోవడం అసలుకారణం. వెనుకబడిన ప్రాంతాలలో ఏర్పాటుచేయబడిన పాఠశాలలో విద్యార్థులులేక ఖాళీగా పడి ఉంటున్నాయి. నియమించబడిన ఉపాధ్యాయుడు నకిలీ హాజరుపట్టీ తయారుచేసి ఉత్తిచేతులతో తిరిగి వెళ్తున్నాడు. ఆ ఉత్సాహమే ఉంటే జైళ్ళల్లో ఇనుప పాత్రలే పలకలుగా, కంకర రాళ్ళే కలంగా తయారుచేసుకుని పండితులుగా తయారైనవారు ఎందరో ఉన్నారు. మనస్సు ఉత్కంటగా ఉండే సహాయకుల సహకారం కూడా తక్కువేమీ ఉండదు.

సామర్థ్యాన్ని వ్యాయామశాలలోనో, లేదా టానిక్కులు అమ్మే దుకాణాల నుండో పొందలేము. సంయమనం, సాధన, ప్రణాళికాబద్ధ దినచర్యతోనో అభీష్టసిద్ధిని సాధించగలం. ఇతరుల రక్తం మన శరీరంలోకి ప్రవేశించిన తరువాత కూడా దాని ప్రయోజనం కొంత సమయం కొరకు మాత్రమే ఉంటుంది. మన నిజమైన రక్త ఉత్పాదన వ్యవస్థ సరిగా ఉంటేనే పని జరుగుతుంది.

అధిక సంపాదన, అధిక వితరణకు చేసే బాహ్య ప్రయత్నాలన్నీ మనిషి యొక్క విశ్వాసం ఉన్నత స్థితికి చేరుకున్నప్పుడే విజయవంతమవుతాయి. జరిగే పొరపాటు ఏమిటంటే మనిషి దీనుడుగా, బలహీనుడుగా అసహాయుడుగా, అసమర్థుడుగా భావించడం జరుగుతుంది. విచిత్రమైన అలవాట్లలో మార్పు తేవడానికి బదులు అధిక సంపాదనకు ప్రణాళికలు వేసుకుంటూ ఉంటారు. దీర్ఘకాలమైనా కూడా పరిస్థితి యథావిధిగానే ఉంటుంది. ఏదో మౌళిక పొరపాటు జరుగుతున్నదని అప్పుడు గుర్తిస్తాడు.

సాధారణ ప్రజలలో ధనసంపదే ప్రగతికి ఆధారం అనే భ్రమ కూడా ఉంది. ధనికుల దాబు, దర్ప వేషాధారణ, భోగ విలాసాలను చూసి వారు సుఖంగా, సమున్నతంగా ఉన్నట్లు కనబడడమే ఈ భ్రమకు కారణం. అయితే వారిపై పై మెరుగుల తీసిచూస్తే లోపల ఒక అస్థిపంజరమే. ఏదో ఒక మూసలో నడుస్తున్నట్లు తెలుస్తుంది. ఈర్ష్య అనుమానాలనుండి తమ మరియు తమవారి దుర్వ్యసనాలు, దుర్గుణాలస్థితి ఉద్విగ్నంగా, హీనులుగా, చింతాగ్రస్తులుగా తయారుచేస్తూ ఉంటుంది. భావన ఆనందాన్ని అపహరిస్తున్నాయి.

వెనక్కి తిరిగి చూసుకుంటే మనిషి కావలసిన దానికన్నా ఆరోగ్యంగా సుఖంగా, సంతోషంగా కలసిమెలసి ఆనందించేస్థితిలో ఉన్నప్పుడు విద్య, సంపద, విజ్ఞానం ఇంత చమత్కారంగా అభివృద్ధి చెందలేవు. పెరిగిన సంపద యని లక్షలాది సంవత్సరాలు శ్రమించి దూరదృష్టితో ఆర్జించిన సభ్యత, సంస్కారాలను లాక్కున్నది.

ఇక్కడ సుఖ సాధనాలు దుర్గతికి గల కారణాలను చెప్పడంలేదు. కాని వాటి సద్వినియోగం జరిగితే పరిస్థితి సాధానాలు తక్కువగా ఉన్న ఆనాటికంటే బాగా ఉండేదని మాత్రమే చెబుతున్నాం. ఆనాడు వికసించిన భావచైతన్య ఆధారంగా స్వల్పంగా ఉన్న సాధానాలను కూడా శ్రేష్ఠతమంగా ఉపయోగించుకొని తమతో వీరు అందరినీ వాతావరణాన్ని నిజమైన సమృద్ధంగా, సమున్నతంగా తయారుచేయడంలో విజయం సాధించేవారు. అలాంటి వాతావరణాన్ని సత్యయుగంగా పిలవబడుతున్నది.

ఎంతో సాధించామని చెబుతున్న ప్రగతియొక్క విశాల సరంజామా లభిస్తున్నా కూడా భయానకమైన విరుద్ధ వాతావరణం ఎందుకు తయారైంది? లోతుగా ఆలోచిస్తే బుద్ధి భ్రమే ఈ అనర్థానికి కారణమనే విషయం అవగతమవుతుంది. మరి బుద్ధిని దూషించాలా? కాదు. అది భావసంవేదనాల ఆధారంగా నిర్ధారించబడుతుంది. భావనలలో నీరసం, కౄరత్వం లాంటివి కలిస్తే ద్రావణ సరోవరంలో ఏది పడినా చూస్తూ చూస్తూనే దాని స్వతంత్రశక్తి కాలి దానిలోనే కలిసిపోతుంది. భావసంవేదనలు విషపూరితం కావడం ఆ రంగం వికృతంగా తయారవటమే సమృద్ధి నైపుణ్యం వికసించి విస్తరించిన అన్ని రకాల ఆపదలకు మూలకారణం. మూలంలోనే మార్పు తేవాలి. కుళ్ళిన బురదమీద తేలే నీళ్ళుకూడా త్రాగడానికి పనికిరావు. దుర్భావనలతో దుర్బుద్ధే ఉదయిస్తుంది. దాని ఆధారంగా దుర్గతి కాక మరేమీ లభించదు కదా!

సమగ్ర సమాధానం

మనిషిపై దేవత్వ ఆవరణనుండి

పదార్థ సంపద ఉపయోగం ఎంత గొప్పగా ఉన్నా వాటిని దుర్వినియోగం చేస్తే అమృతంకూడా విషంగా మారుతుంది. కలం తయారుచేయడానికి ఉపయోగించే చాకు ఎవరి ప్రాణాలనా తీయడానికి కూడా కారణం కావచ్చు. బలం, సంపద, విద్యా విషయంలో కూడా ఇదే వర్తిస్తుంది. సద్వినియోగం చేసేవారి సద్బుద్ధి జాగృతమై ఉన్నప్పుడే వాటి సత్పరిణామాలను చూడగలుగుతాము. నీతిపట్ల, సమాజం పట్ల నిష్ఠ కలిగి ఉండే చాలదని ఇక్కడ గుర్తించాలి. అంత భావ సంవేదనల పావన ప్రవాహమే మంచి – చెడుల ఆటుపోటులను తీసుకొస్తూ ఉంటుంది.

సాధారణంగా అందరి మస్తిష్కం సరిగానే ఉంటుంది. పిచ్చివాళ్ళు వెర్రివాళ్ళ సంఖ్య పరిమితంగానే ఉంటుంది. మరి మంచి మస్తిష్కం ఆదర్శవాద ఉత్క ృష్టతను ఎందుకు ఆశ్రయించదు? దానిని అనార్థలే ఎందుకు స్ఫురిస్తూ ఉంటాయి? సదుపాయాలు, ప్రసన్నత, ప్రగతి లాంటి మంచి ప్రకృతులు చాలా దూరంగా ఉంటున్నాయి. దానికి విరుద్ధంగా సంకటాలు, ఆపదలు, భయోత్పాతాలే ఉత్పన్నమవుతూ వస్తున్నాయి. ఈ సత్యాన్ని తెలుసుకోవాలంటే భావ సంవేదనల లోతుకు వెళ్ళాలి. అంతఃకరణంలో శ్రద్ధ, సంవేదనాల శీతలత్వం, సరసత్వం నిండి ఉంటేనే సదాశయవాతావరణం తయారవుతుంది. మనసైతే ఒక దాసి, అంతఃశ్రద్ధ అనేని రాణికి సేవ చేసే ఆజ్ఞల కూడా ప్రతిక్షణ ఎదురుచూస్తూ ఉంటుంది.

దేవ మానవులలో ప్రతిఒక్కరూ తమ సదుపాయాలు, కోరికలను అంచుకొని తద్వారా మిగిలిన ఉదాత్త ఆశయాలను భగవంతుని చరణాల వద్ద సమర్పించవలసి వచ్చింది అనే స్పష్టం. లోక కళ్యాణంకోసం, తాత్మిక సంస్మరణ కోసం తమ శక్తిలోని అణువణును సమర్పించవలసి వచ్చింది. ఈ మూల్యాన్ని చెల్లించిన తరువాత ఎవరికైనా సరే దైవానుగ్రహం, మరియు దానిద్వారా వికసించే అత్యున్నత వ్యక్తిత్వం లభిస్తుంది. దీనినే మహనీయస్థితి అంటారు. ఈ శ్రేష్ఠత్వాన్ని చరితార్థం చేసుకునే వారినే దేవమానవులు, దేవదూతలు అంటారు. వారి ప్రజల శ్రమాధారం మీదనే శాంతిమయ

వాతావరణ తయారవుతుంది. ప్రపంచం అంతా సుందరంగా, సమున్నతంగా తయారవుతుంది.

తాత్త్విక దృష్టిలో ఈ ప్రగతిశీలత, కుటిలత్వం వైపు ఉండే బుద్ధివాద మనస్తత్వానికి ఏ మాత్రం శోభనివ్వదు. ఇందులో వారికి ప్రత్యక్షంగా నష్టమే కనిపిస్తూ ఉంటుంది. తమకు మరియు ఇతరులకు ఏ కొంచెం లభించినా దాన్ని మొత్తంగా మింగివేయడం లేదా చిందర వందరగా పడవేయటమే ఆ భౌతిక దృష్టి యొక్క ఏకైక కర్తవ్యం. అది జానమానసాన్ని ప్రముఖంగా ఆక్రమించుకున్నది. సంకీర్ణ స్వార్థ పరత్వం, స్వచ్ఛంద ఉపయోగకోరికలు ఉత్పన్నమవుతాయి. వాటి ప్రేరణలోనే క్రూరత్వం ఉదయిస్తుంది. అది కేవలం మింగివేసే శిక్షాణన. ఇవ్వడమే కాక ఏదో ఒక స్థాయికి చెందిన అనాచారాలను ఉత్పన్నం చేస్తుంది. ఈ పరిస్థితి ఇచ్చిన వరమే క్రూరత్వం. అనావసర సంపాదనకు, అవాంఛనీయ భోగాలను అనుక్షణం అదే ప్రేరేపిస్తూ ఉంటుంది. ఈ మానసిక స్థితి ఎక్కడ ఉంటే అక్కడ చిత్ర విచిత్రమైన ఆపదలు, కలహాలు ఉత్పన్నమవుతూ ఉంటాయి. ఈ మానసిక స్థితిని ఇతరత్రా, కుటిలత్వం, నాస్తికతా లేదా వినయాన్ని, దక్షతను అంతం చేసే సామర్థ్యం గల వడగళ్ళ వానంత సమానమైనదిగా భావించవచ్చు.

కాలుష్యం, అనైక్యత, యుద్దోన్మాదం, దారిద్ర్యం, వెనుకబాటుతనం, అపరాధాలకు ఆధారం ఏమిటో వెదికితే వస్తువులను దానవ స్వార్థపరత్వం కోసం వినియోగించడం వలనే ఈ ఆపదలు ఉత్పన్నమయ్యాయని తెలుస్తుంది. శారీరక, మానసిక ఆరోగ్యాన్ని నాశనం చేయడంలో అసంయమనం, దుర్వ్యసనాలో ప్రధాన భూమికను పోషిస్తున్నాయి. మనుష్యుల మధ్య నడిచే మోసం, దగా, కపటం మరియు విశ్వాస ఘాతుకం వెనుక కూడా ఈ మానసిక స్థితే పనిచేస్తూ ఉంటుంది. ఇందులో కనిపించే అవాంఛనీయత అంతా వాస్తవానికి ఈ వికృత మానసిక స్థితి వరదానమే.

దోషం విజ్ఞానానికి కాదు, బుద్ధి వాదానికి కాదు. ఎక్కువగా లభించిన వస్తువులను కూడా ప్రస్తుత అనర్థానికి దోషులుగా చేయలేము. వికసించిన బుద్ధివాదం, విజ్ఞానం, వైభవం, నైపుణ్యాలను సదాసయంతో ఉపయోగించుకోగలిగితే అధఃపాతాళం స్థానంలో సముద్ర మధ్య నిలిచి ఉండే కాంతి స్తంభంలా తయారై ఉండేది. శ్రేష్ఠులు అని చెప్పబడే కొంతమంది లభించిన వస్తువుల ప్రయోజనాన్ని కొంతమంది వరకే అందించడానికి తొందరపడి ఉండకపోతే ఈ ప్రగతి జనులందరి సుఖసౌభాగ్యాలను అనేకరెట్లు పెంచి ఉండేది. నవ్వుతూ నవ్విస్తూ ఆడుతూ ఆడిస్తూ జీవించే సౌకర్యం ప్రతిఒక్కరికీ లభించి ఉండేది. వికసించిన మానవ నైపుణ్యం వెనుకబడినవారిని ఇంకా దిగజార్చడం, సమర్థులను ఇంకా సంపన్నంగా తయారుచేసే కుట్రలతో సంలగ్నం కావడం సిగ్గుపడవలసిన విషయం.

వికృతులు చూడటానికి పైకే కనిపిస్తాయి. కాని వాటికి మూలం అంతరాళల్లోని కుసంస్కారంతో పెనవేసుకొని ఉన్నది. ఈ రంగాన్ని సంస్కరించి, పోషించి, ఉదయింప చేయగలిగితే చింతన, చరిత్ర మరియు వ్యవహారాలు మారాయని, దానితోపాటే అత్యున్నత పరివర్తన కూడా సునిశ్చితమని అర్థం చేసుకోవాలి.

భగవంతుడు అసంఖ్యాక రిద్ధులు – సిద్ధులు భాండాగారం. వాటిలో ఆపదలు మరియు అవాంఛనీయతల నివారణకు మా సమగ్రశక్తి ఉంది. తల్లి తన బిడ్డను ఒడిలోని తీసుకోవడం, గుండెకు హత్తుకోవడంలాంటి లాలింపులాగా అది మనిషితో ఘనిష్ట సంబంధం కోసం ఉగ్రూతలూగుతూ ఉంటుంది. మానవుడే కామం, తీవ్రకోరికల బొమ్మలతో ఆటలాడుతూ ఉంటారు. కృతికృత్యులను చేసే మురిపెంవైపే నిరంతరం చూస్తూ ఉంటారు. దానిని సమీపంగా పిలవడానికి, దాని వారసత్వాన్ని పొందడానికి ఒక శుభ్రమైన సంస్కరించబడిన స్థానాన్ని ముందుగానే నిర్ధారించుకోవాలి. ఆ స్థానం అతని అంతఃకరణమే కావచ్చు.

అంతఃకరణ శ్రద్ధ, దివ్య, చైతన్య సంయోగాల ప్రయోజనాన్నే దివ్య సంవేదన అంటారు. అది నూతన ఉల్లాసంతో, నూతన రూపంతో ఉదయిస్తుంది. ఇదే దాని యదార్థతకు గుర్తింపు. నమ్ముకొన్నయితే ప్రతిభావంతులలో కూడా అంకురింపజేయవచ్చు. చిత్రపటాలను చూసి కూడా ప్రయోజనులను స్మరించుకోవచ్చు. అయితే నిజమైన కలయిక ఎంత ఉల్లాసాన్ని నింపుతుందంటే దాని అనుభూతి అమృత నిర్ఘరిణి ప్రవాహం లాగా వెలువడుతుంది. ఈ అవగాహన కలుగగానే మనిషి కాయాకల్పం లాంటి స్థితికి చేరుతాడు. దీనివలన ప్రతి ఒక్కరికి అహంకారం అంతరించిపోవడం కనబడుతుంది. సమగ్ర లోకచైతన్యం వారిలోపల ఘనీభూతమవుతుంది. అలాంటి స్థితిలో పరమార్థమే నిజమైన స్వార్థంగా తయారవుతుంది. ఇతరుల సౌకర్యాలే తమ సంతోషంగా తోస్తుంది. వారి సంతోషానికి కేంద్రం ఇతరుల సేవ – సహాయంలో ఘనీభూతమవుతుంది. అలాంటి వ్యక్తులు తమ చింతన, క్రియాకలాపాలనం లోకకళ్యాణంతో, సత్ప్రవృత్తుల వృద్ధిలోనే నియోగించగలుగుతాయి. వ్యక్తిలో భగవంతుని శక్తి ఉదయిస్తే మనిషి దేవత్వం ఉదయించిన వ్యక్తిగా కనిపిస్తాడు. ఈ అవతరణ వ్యాపిస్తే భూమిమీద స్వర్గ అవతరణ పరిస్థితులు సర్వత్రా వ్యాపించినట్లు కనబడుతుంది.

ఒకటే భ్రాంతి – భావ సంవేదన

అద్దాన్ని సుత్తితో పగులగొడితే అది చిరచిరలాడుతూ ముక్కలుగా చెల్లాచెదరవుతుంది. కాని సరిఅయిన చెడ కావలసిన విధంగా ముక్కలుగా విభజించలేదు. పెద్ద రాతి బండలను ఛేదించాలంటే వజ్రపు మొన ఉన్న బర్మాతోనే పని జరుగుతుంది. పర్వతాలలో సొరంగాలను త్రవ్వాలంటే డైనమైట్లు అవసరమవుతాయి. గడ్డపారలతో త్రవ్వుతూ ఉండటం వలన విజయం సందిగ్ధంగానే ఉంటుంది.

ప్రస్తుతం వ్యాపించి ఉన్న అసంఖ్యాక అవాంఛనీయతలతో యుద్ధం చేయాలంటే వాడుకలో ఉన్న ఉపాయాలు సరిపోవు. దారిద్ర్యమే అన్ని ఆపదలకు ఏకైక మూలం అని చెబితే సరిపోదు. సర్వసాధారణ ప్రజలను కోరిన సంపదలతో నిండే ఏదైన నేరు మార్గాన్ని తయారుచేయగలిగినపుడే సమాధానం లభిస్తుంది. ఇది సాధ్యంగా కనబడదు. అదే విధంగా ఉన్నత విద్యావంతులు, నిపుణుల అని చెప్పబడవారు తను ప్రత్యేకతలను దురుపయోగం చేయరని, ఆర్జించిన యోగ్యతల ప్రయోజనాన్ని సాధారణ ప్రజలను చేరవేస్తారనేది కూడ అసాధ్యంగానే తోస్తుంది. కపటంతో నిండిన కష్టాలు నిలవవు. సంపద ద్వారా లభించే సౌకర్యాలను ఎవరూ వద్దనలేరు. అయితే పొందిన వాటన్నింటినీ సద్వినియోగం చేస్తారని విశ్వసించలేము. దానికి దుర్వ్యసనాలు, ఆటంకవాదుల అనాచారాలే కారణం.

వర్తమాన కష్టాలను నివారించడానికి సాధారణంగా సంపద, శక్తి, ప్రతిభలను ఆశ్రయిస్తుంటాము. ఈ మూడింటి వంకే నోరు తెరిచి ఆశగా చూస్తుంటాము. అయినా కూడా గడచిన కాలంలో జరిగిన దానిని బేరీజు వేసుకుంటే నిరాశే మిగులుతుంది. ఎక్కడ ఈ మూడింటిని అధిక మొత్తంలో కూడబెట్టడం జరిగిందో అక్కడే ఒక రకమైన ఉన్మాదం ఉత్పన్నమైంది. ఈ సగంపిచ్చి మానసిక దశలో లోకులు సదుపాయాల పెంపుదల పేరుతో దురుసుగా ప్రవర్తించి తమ ఇష్టం వచ్చినట్లు చేస్తున్నారు. తమ వారి ప్రయోజనం కోసమే వారి సంపాదన ఖర్చవుతూ ఉంటుంది. సత్ప్రవృత్తుల సంవర్ధనలో కాస్తోకూస్తో ఉపయోగపడవలసిందంతా దాబు, దర్పం, అహంకార ప్రదర్శనలోనే వ్యయమైపోతుంది. వైభవం కూడా మత్తు పదార్థాల లాగా తక్కువ ఉన్మాదాన్నేమీ ఉత్పన్నం చేయడం లేదు. ఆ మత్తులో అధికాధికంగా కూడబెట్టడం, అపవ్యయం, లాంటి ఉన్మాద ఆచరణే కనిపిస్తూ ఉంది ఇలాంటి స్థితిలో పైన చెప్పిన త్రివిధి సమర్థతలను పెంచి, పోషించినంత మాత్రాన ప్రస్తుత కష్టాలు తీరతాయని నిర్ణయానికి రావడం చాలా కష్టం.

నిజమేమిటంటే సామర్థ్యం రాగానే బలవంతులని చెప్పుకొనే వారు అందరూ ఆపదలను, కలహాలను నలువైపులా ఉత్పన్నం చేశారు. కాలుష్యాన్ని పెంచిపోషించే కార్యానాలను సంపన్నులైన వారే ఏర్పాటుచేశారు. వారే నిరుద్యోగాన్ని, పేదరికాన్ని పెంచుతూ వచ్చారు. ఉగ్రవాదం, ఆక్రమణ, అనాచారాలలో లగ్నమైన వారు బలవంతులే. ఖరీదైన మాధ్యమాల ద్వారా యుద్ధోన్మాదాన్ని రెచ్చగొట్టడం వారికే సాధ్యమవుతుంది. ప్రతిభావంతులని చెప్పబడే వైజ్ఞానికులు మృత్యుకిరణాలను ఆవిష్కరించారు. కాముకత భూమినుండి ఆకాశానికి ఎగరడం వెనుక కళాకారులమని చెప్పుకునేవారి రచనలే పని చేస్తున్నాయి. అశ్రద్ధకు జన్మనిచ్చిన శ్రేయస్సు తెలివిగలవారికే దక్కుతుంది. మత్తుపదార్థాలను ఇంటిటికీ చేరవేసే చాతుర్యం ధనికుల స్వేచ్ఛాచారాన్ని తెలియజేస్తోంది. ఇలా చర్చించుకుంటూపోతే విద్యావంతులు, బలవంతులు, సంపన్నులు, ప్రతిభాశీలుర అతి చిన్న సమూహమే కొద్దిసమయంలోనే ఈ అనర్థాలను తీసుకొచ్చారని తెలుస్తుంది.

ఇక్కడ సాధన సంపదను నిందించడమూ లేదు. బలహీనత వినయానికి కారణమవుతుందనీ చెప్పడం లేదు. వెనుకబాటు తనాన్ని తొలగించడానికి ఇదే ఏకైక ఉపాయం కాదని మాత్రమే చెబుతున్నాము.

మానసిక స్థితే పరిస్థితులకు జన్మదాత్రి అన్న విషయాన్ని వేలసార్లు తెలుసుకోవాలి. లక్షల సార్లు తెలియజేయాలి. అందువలన పరిస్థితులలోని ఆపదలను పూర్తిగా మార్చాలంటే ప్రజల మానసిక స్థితిలో దూరదృష్టితో కూడిన వివేకాన్ని ఉదయింప జేసి లోతుగా ప్రవేశపెట్టాలి. ఇక్కడ మానసిక క్షేత్రం మరియు బుద్ధి సంస్థానం కూడా స్వతంత్రం కావనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. భావనలు, ఆకాంక్షలు, నమ్మకాల ఆధారంగా వాటి దిశాధారను నిర్మించుకోవాలి. వాటి ఆదర్శవాద ఉత్కృష్ట స్వరూపం అంతఃకరణంలో భావ–అనుభూతులుగా తయారై ఉంటాయి. ఈ సూత్రాన్ని సంస్కరించగలిగితే ఏ వ్యక్తి అయినా ఋషిగా, దేవమానవుడుగా తయారుకాగలుగుతాడు. ఈ ఏకైకతత్వం ఎంత సమర్థవంతంగా ఉంటుందంటే ఇతర అసమర్థతలు ఎన్నుకేవలం ఒంటరి శక్తి ఆధారంగానే తనకే గాక సమస్త ప్రపంచ ధర్మ పక్షాన్ని కాయాకల్పం చేయవచ్చు. ఇరవై ఒకటవ శతాబ్ద ఉజ్వల భవిష్యత్తుకు ఏదైనా ఖచ్చిత ఆధారం ఉంది. అంటే అది ప్రజల భావ – అనుభూతులను ఉత్కృష్టంగా, ఆదర్శవంతంగా ఉదాత్తంగా తయారు చేయడమే. ఈ సదాశయ వృద్ధి ఏ స్థాయికి చేరాలో తన అందరి వాడు, అందరూ తనవారు అని గుర్తించే స్థితికి పరిపక్వత చెందాలి.

సంపద ప్రపంచంలో ఏ అనుపాతంలో నిర్మించబడిందంటే కలిసి పంచుకొని తినే నీతిని అలవరచుకొని అందరూ సాధారణ నాగరికుల లాగా జీవించగలగాలి. దీనితోపాటు పెరిగిన శ్రమ ఆధారంగా ఇంతకంటే ఎక్కువ ఆర్జించగలిగితే దానిని వెనుకబడిన వారిని ఉద్ధరించడానికి, దిగజారుతున్న వారిని కాపాడడానికి సమున్నతులను, సత్ప్రవృత్తుల పెంపుదలను ప్రోత్సహించడానికి వినియోగించాలి.

అనావర్యక సంపాదన కోరికకు వివశులై ఆ అనర్థకోరిక సంరచనల్లో మునిగితేలుతూ అనేకానేక రంగు రూపాలు గల అనాచారలను వ్యాపింపజేసి, విస్తృతపరిచి, ప్రచండంగా తయారుచేయడాన్ని చూస్తున్నాము. అవాంఛనీయతలతో పోరాడి విజయం సాధించాలంటే కోరికలను తగ్గించుకోవడం ఒకటే మార్గం. వీటి కొరత వలన ప్రజలు దిగులుగా ఉంటారో దానిని అధిగమించే ప్రతిభ వారిలో ఉదయించాలి. అప్పుడే వారికాళ్ళమీద వారు నిలబడి పోరు తీస్తూ విజయం సాధించగలుగుతారు.

ఆర్థికదానాలు చేయవద్దని చెప్పడం లేదు. దిగజారుతున్న వారిని లేవదీయడానికి సహకారం అందించాలని చెబుతున్నాను. మనిషి తనకు తాను సమర్థుడు పరిపూర్ణుడు అని మాత్రమే చెబుతున్నాము. ఆత్మవిశ్వాసాన్ని, శ్రమశీలతను జాగృతం చేస్తే యాచన అనే ప్రశ్నే తలెత్తదు. కొరతను, అవ్యవస్థను పూరించడానికి కావలసినంత సంపద లభిస్తుంది.

21 వ శతాబ్దం భావసంవేదలను ఉదయించి, ఉదయింపజేసే అవధి. నిర్లక్ష్యం చేయబడిన ఈ రంగాన్ని ఆకుపచ్చగా తయారుచేసే నిష్ఠావంతులైన మౌలికులుగా మనం తయారుకావాలి. ఈ విశ్వఉద్యానవనం ఈ ఆధారం మీదే పచ్చపచ్చగా, పూలు పళ్ళతో సువాసనలు వెదజల్లగలుగుతుంది. అది స్వర్గలోక నందనవనంతో సమానమైనదిగా కనిపించినా ఆశ్చర్యపడవలసిన పనిలేదు.

దానవత్వం కాదు దేవత్వాన్ని వరించండి.

సృజన మరియు వినాశనం, ఉత్థాన – పతనాల శక్తులు ఈ ప్రపంచంలో నిరంతరం తమ తమ పనులు చేయిస్తూ ఉంటాయి. వీటినే దేవ – దానవులనీ వాటి ప్రతి క్రియలనే స్వర్గ నరకాలనీ కూడా చెప్పవచ్చు. ఈ రెండిలో తన తెలివి తేటలతో దేనినో ఒక దానిని ఎన్నుకొని తద్వారా ఉత్పన్నమయ్యే సుఖ–శాంతుల లేదా పతన పరాభవాలను అనుభవించే అవకాశం మనిషికే ఇవ్వబడింది. లేవాలా, పడిపోవాలా అన్నది నిర్ణయించుకున్న తరువాత తదనుగుణంగా సహకారం – సదుపాయాలు ఈ ప్రపంచంలో ఎక్కడికక్కడ లభిస్తుంటాయి. ఇష్టానుసారంగా వాటిని అందించుపుచ్చుకోనూ వచ్చు లేదా మొట్టికాయలు వేసి పారద్రోలవచ్చు. ఈ శక్తి కారణంగానే మనిషిని తన భాగ్యానికి తానే నిర్మాత మరియు భవిష్యత్తును అధిష్ఠాత అని కూడా చెప్పవచ్చు. తన లేక తన సముదాయత, మరియు ప్రపంచంకోసం ఆపదనలను కూడా సుసంపన్నతలను ఆర్జించడం వారి వారి ఆకాంక్షలు

– ఇష్టాలమీద ఆధారపడి ఉంటుంది.

సాధారణంగా మనిషి విజయాల శ్రేయస్సును తను తీసుకొని హాని లేదా అపకీర్తి వచ్చినప్పుడు ఆదోషాన్ని ఇతరుల మీదకు తోసివేస్తే ఉంటాడు. కాని యదార్థం తన స్థానంలో స్థిరంగా ఉంటుంది. దీనిని ఆత్మ వంచనగా చెప్పవచ్చు. అయితే మార్పు పరివర్తన లాంటి శక్తి వారికి లేదు.

విషయం ఈనాటి పరిస్తితుల సందర్భంలో వాటికి కారణాలని తెలుసుకొని సమాధానాలు పొందడం గురించి. లోతుగా అధ్యయనం చేసిన స్థాయి పరిస్థితులను ఆహ్వానం పలుకుతూ ఉంటారు. ఎవరైనా ఏమి చేయగలరు, హానిని లాభంగా, లాభాన్ని హానిగా భావించి కూర్చుండే? కురూపు ముఖాన్ని చూసుకుంటూ ఆ ఆక్రోశాన్ని అద్దంమీద చూపవచ్చు. కాని దీనిద్వారా ముఖం మీద ఉన్న కురూపాన్ని తొలగించలేము. కష్టాలకు కారణం అందుకు సమాధానం మనలోనే వెతుక్కోవడం మంచిది. ఫలితం ఇష్టమైనదైతే దానికి తయారీరూపంలో ఆత్మశక్తిని తదనుగుణంగా తయారుచేసుకోవడానికి మన శ్రమను నియోగించాలి.

పనులు శరీరం ద్వారానే జరుగుతాయి. దాని గురించిన ఆలోచన పులగం మస్తిష్కంలో వ్యక్తమవుతుంది. కాని ఈ రెండింటికి అవసరమైన ప్రేరణ ఇచ్చే శక్తిని ప్రసాదించే ప్రక్రియ అంతరాళాల లోతుల్లో ప్రారంభమవుతుంది. అగ్నిపర్వతం బ్రద్దలవడం, భూకంపనాలు లాంటి ఘటనల ఉత్పత్తికి మూలం వాస్తవానికి భూగర్భలోతుల్లోనే ఉంటుంది. మేఘాల మన పోలాల్లో, వాకిట్లోనోపే కురిసినా వాస్తవానికి దాని ఉత్పత్తి కారణం సముద్రం నుండి ఎగిరి వచ్చే ఆవిరియే.

మంచి చెడుల విషయంలో కూడా ఇలానే ఆలోచించగలగాలి. పనిచేయడంలో, ప్రణాళికలు తయారు చేయడంలో శరీరం, మస్తిష్కం ఎంత పనిచేయడం చూడవచ్చు. కాని ఈ తంత్రం అంతా ఎక్కడినుండి వచ్చినా ఇది తెలుసుకోవాలనే ఉత్సుకత ఉండే అంతః చేతనలో దాగిఉన్న ఆకాంక్షలో సూత్రధారులుగా గుర్తించవలసి ఉంటుంది.

విజ్ఞానం కాలుష్యాన్ని వెదజల్లే పెద్ద పెద్ద పరిశ్రమలను నిర్మిస్తే మంచిదే కాని వాటిద్వారా వెలువడుతున్న విషం మరియు నిరుద్యోగ భూతం మీద కూడా దృష్టి నిలపాల్సింది. ఈ ప్రశ్న ఉదయించకపోతే సమస్యే లేదు. కాని ఆ ప్రణాళికలను అమలుచేసే వారి అంతరాళాల్లో అధిక ధన సంపాదన కాంక్ష ప్రధానంగా ఉంటుంది. హానికారక ప్రతిక్రింద ఆలోచన వచ్చినపుడు సాధారణ మానవులతో మనకు ఇచ్చిపుచ్చుకూ ఏముందంటే ఛీత్కార భావం వారిలో మెదిలి ఉండవచ్చు. వారిలాభం గురించి ఆలోచించడమే వారి సంతోషం.

సాహిత్య రచయితలకు, సినిమాలు తీసే వారిని వారి లాభికు ప్రదానంగా కనబడి ఉండవచ్చు. లేకపోతే ప్రచార సాధనాలల అవాంఛనీయతను చూపించినపుడు ఆలోచిస్తే సొంత లాభాన్ని ఆర్జించే అత్యుత్సాహంతో, ప్రజల మనస్సులను వికృతంగా తయారుచేసి ప్రమాదాన్ని ఉత్పన్నల చేయలేరుగదా!

యుద్ధోన్మాద వాతావరణాన్ని తయారుచేయడం, సరంజామాను సేకరించడంలో ఏదో ఒక వర్గానికి లాభకులాభంగా కనపడి ఉంటుంది. లేకపోతే ఆక్రమణ, ప్రత్యాక్రమణలతో అసంఖ్యాక మనుషుల, కుటుంబాల భయంకర నాశనం వారికి కనబడేది. కాని అలా జరగడం లేదు. తమను సర్వసమర్థులుగా, సర్వ సంపన్నులుగా తయారుచేసుకోవాలనే ఉన్మాదం నాశనంనుండి ఆక్రమణ వరకు అనేక కుతంత్రాలను రచిస్తూ ఉంటారు. ఇంతటి దుస్సాహసం తమ చైతన్యాన్ని క్రూరంగా మార్చుకొన్నపుడే సాధ్యమవుతుంది. ఇతరులంతా ఈ భయంతో భారీగా కష్టములను భరించవలసివస్తుంది. దీనికి క్షమార్పణ పొందిన తరువాతే అపరాధుల, ఆక్రమణదారులు, ఉగ్రవాదులు తయారవుతారు.

మత్తు పదార్థ ఉత్పాదకులు, వ్యాపారులు, దొంగలు తమ వ్యక్తిగత లాభం ఏవిధంగా అసంఖ్యాక ప్రజలను నాశనం చేస్తుందని అనుమానించగలిగితే, అలాంటి అనుభూతులు వారి అంతరాళాల్లో మొగ్గ తొడిగితే వారు ఖచ్చితంగా ఈ అనర్థాలనుండి చేతులు వెనక్కి తీసుకొని తమ జీవన ఉపాధక వేలాది ఇతర మార్గాలను అన్వేషించగలుగుతారు.

పశు పక్ష్యాదులను భక్షించే వారి మనసులో ఆ అమాయక ప్రాణులలాగే మనం ఎంత భయంకర బాధను అనుభవిస్తూ ప్రాణాలను విడుస్తామోనని ఆలోచన ఏమాత్రం వచ్చినా ఎలా జీవించగలం? ఆ భయాన్ని సొంత అనుభూతులతో జోడించగలిగేవారు బహుశా కత్తిని నిర్దయగా ప్రయోగించలేరు.

స్త్రీల మీద ప్రజనన భారాన్ని మోపే భర్తలని చెప్పబడే మహోదయుల, తమ సహధర్మచారిణి పట్ల తాము వ్యవహరిస్తున్న తీరును, వారిని పెడుతున్న బాధలను గుర్తుకుతెచ్చుకుంటే తమ స్వేచ్ఛారణను అంతటితో ఆపివేయవలసిందే. సొంత ఆనందం అనుభవించే ముందు దాని భావి పరిణామం ఎలా ఉంటుంది అనేదికూడా ఆలోచించాలి. తన ఆర్థిక వినాశనం మరియు పిల్లల భావిజీవితానికి తనదే బాధ్యతగా గుర్తించి ఇష్టానుసార వ్యవహారాలకు ఫుల్‌స్టాప్ పెట్టాలి.

దోష – ఘటనలను చూస్తూ నిశ్చితంగా ఉండకూడదు. ఈ అవాంఛనీయ సంఘటనల ప్రవాహం ఏ భావనాక్షేత్ర వికృతి కారణంగా ఉత్పన్నమవుతున్నది. దానిని ఆపడానికి ఫలప్రథమయ్యే ప్రయత్నాలు ఎలా చేయాలి అనేది కూడా ఆలోచించాలి.

అనుభూతులలో కరుణ అనేది ఉండి ఇతరులు కూడా మనలాగే కనిపిస్తారు. తెలివైన వారెవరూ తమవారిపై దాడి చేయలో అలాగే తమకు హాని జరుగుతుంటే సహించలేరు. ఇదేవిధంగా ఈ ఆత్మభావన సమాజమంతటా విస్తరిస్తే ఎవరికైనా హాని తలపెట్టాలనే సతాయించాలనే ఆలోచనే కాళ్ళు, చేతులను వణికిస్తుంది. ఛాతిలో హృదయం అనే వస్తువేదో ఉన్నవారు ఎవరూ తమని తాము రాక్షసులుగా క్రూరంగా తయారుచేసుకోవడానికి సిద్ధపడరు. తమ క్రియలు, ఆలోచనలను యాంత్రికంగా మార్చుకోకుండా, వాటిలో ఆత్మశక్తిని కూడ కలిపితే ఆత్మీయత, సహకారం, సేవాసాధనాలకు నిరంతరం వ్యాకులపడుతూ ఉంటారు.

సమస్యలకు తాత్కాలిక సమాధానం మత్తుమందు సేవించి స్పృహతప్పినా దొరుకుతుంది. తెలివి, స్పృహ అనేదిలేకపోతే ఇక సమస్య ఏముంది? ఇక దానికి సమాధానం వెతకడంలో మతలబు ఏముంది? కాని మానవ మహత్యల లోతుగా నాటుకుంటే తల్లిలాంటి వాత్సల్యం ప్రతి ఆత్మలో ఉదయిస్తుంది. హితన సాధన కాక మరేదో ఆలోచనలలోకి రాదు. అప్పుడు అందరినీ ఉద్విగ్నతకు గురిచేస్తున్న చిక్కులు, ఇబ్బందులలో ఏది నిలబడలేదు.

అనువాదం

–డి.వి. ఆర్ మూర్తి (చీరాల)